సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
# చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'







# జానపదాల తోటలో అక్షరాలు పొదిగిన

# పాటమాలి

**ఈటెల్లాంటి పాటలతో అరాచక వ్యవస్థపై యుద్ధం చేసిన మిట్టపల్లి**

పోరుగడ్డ తెలంగాణాలో...సమరశీల ఓరుగల్లు జిల్లాలో..ఆకాశం చూరుకింద నేలతల్లి ఒడిలో నక్షత్రాలతో ముచ్చట్లు చెప్పుకుంటూ సూర్యుడివైపు ఒక కన్ను చంద్రుడి వైపు మరో కన్ను సారించి విప్లవ గీతంలా ఉరుముతూ..ప్రేమ పాటలా చల్లగా చూస్తూ..సమాజంపై ప్రేమ కురిపిస్తూ వెన్నెల స్నానం చేస్తూ..మండుటెండల వేడిని రక్తంలోకి ఇంకించుకుంటూ ప్రకృతిపై చెరగని సంతకం చేశాడు మిట్టపల్లి సురేందర్.మోదుగ పూల సోయగాన్ని సొంతం చేసుకున్నాడు. ఉమ్మడి వరంగల్ జిల్లా చిట్యాల మండలం వెలంపల్లి లో నిరుపేద కుటుంబంలో పుట్టాడు సురేందర్. నియోజక వర్గాల పునర్విభజనలో ఇపుడా గ్రామం భూపాలపల్లి జిల్లాలో ఉంది. తొమ్మిదో తరగతి వరకు చదివాడు. క్లాస్ రూమ్ లో బట్టీలు పట్టే చదువు చదువే కాదనుకున్నాడు. తొందరగా దాన్నుంచి బయట పడ్డాడు. అయితే సురేందర్ గుండెల్లో



రగులుతోన్న ఆలోచన వేరే ఉంది. చుట్టూరా ఉన్న ప్రతీ దాన్నీ పరిశీలనగా చూడ్డం చిన్నప్పుడే అలవాటైంది.

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



చుట్టూరా ఉన్న మనుషులనే కాదు..ప్రకృతి ఒడిలో ఉన్న చెట్టూ పుట్టలను అలాగే చూసేది. వడ్రంగి పిట్టో..పాలపిట్టో..వయ్యారాలు పోతూ రామ చిలుకో..బడుగువర్గాల ప్రతీకగా కాకి పిల్ల సందడి చేసినా..అవి తనకేదో చెప్పాలనుకుంటున్నాయని నిశితంగా గమనించేవాడు. బర్రె దూడ చెంగు చెంగున గంతులేస్తూ పండగలా పరిగెడితే.. సెలయేటి జలపాతం కుందేలు పిల్లలా ఉరుకుతూ వస్తోంటే జీవితానికి ఇవి చాలు అనుకుంటూనే పెరిగాడు సురేందర్. మెజారిటీ ప్రజలు పేదవాళ్లని తెలిసింది. వారి కళ్లు ఎప్పుడూ కన్నీటితో హౌస్ ఫుల్ గా ఉండడం చూసి గుండె కలుక్కుమనేది. సప్త సముద్రాల నీరు ఉప్పగా ఉండడానికి కారణం ప్రపంచంలోని పేదల కన్నీటి ఉప్పెనే కావచ్చునని అంచనా వేసుకున్నాడు. అమ్మా నాన్నలు నువ్వు ఈ పని చేయి అని పెత్తనం చేయలేదు. నువ్వు చదువు మానేయద్దని వారించలేదు. ఒక అందమైన అంకురం తనంతట తానుగా ఎదిగేలా పాదు తీసి అందులో అంకురాన్ని ఉంచి ప్రేమ పోసి పెరగనిచ్చారంతే.





# సంగీతంతో గత జన్మ బంధం ఏదో ఉంది

## అతని అణువణువునా పాట పదిలంగా ఉంది

చుట్టూరా ఉన్న సమాజం ఆరోగ్యంగా లేదని బాల్యంలోనే తెలిసిపోయింది. అసంఖ్యాక అభాగ్యులు తాడిత పీడిత వర్గాలే తన జాతి జనులని నిశ్చయమైంది. బతికేది వాళ్లకోసమే కావాలనుకున్నాడు. నాన్న అంటే చాలా ఇష్టం. తర్వాత అంతగా ఇష్టపడేది ప్రకృతిపైనే. అమ్మ నవమాసాలు మోసి కని పెంచితే నిండు నూరేళ్లూ మనల్ని మోసేది పుడమి తల్లే కదా అన్నది మిట్టపల్లి సురేందర్ ఫిలాసఫీ. ఊళ్లో ఓ గుడి ఉండేది. తెల్లవారు జామున నాలుగు గంటల నుండి గుడిలోని మైక్ లోంచి పాటలు వినపడేవి. ఆ పాటలు చెవుల్లోంచి మెదడులోకి అక్కడి నుండి గుండెలోకి వెళ్లి అక్కడే ఉండిపోయేవి. తాత అద్భుతమైన గజల్స్ ను విని ఆనందించేవారు. మేన మామలు అద్భుతమైన గాయకులు. ఇల్లే ఓ సంగీత ఆల్బమ్ లా అనిపించేది. బహుశా అదే సురేందర్ ఎదుగుతున్న కొద్దీ అతని అణువణువులో సంగీతంపై ప్రేమను పెంచుకుంటూ పోయి ఉండచ్చు. ఇక సురేందర్ తాత గొప్ప గాయకుడు. ఆయన స్వరమే తనకు వచ్చిందంటాడు సురేందర్.



# అక్షరాలను క్షిపణులుగా మలిచాడు

## తెలంగాణా ఉద్యమానికి తానే ఓ ఆయుధమయ్యాడు

ఎదుగుతోన్న కొద్దీ మిట్టపల్లి గుండెల్లో గుబులు పెరుగుతూనే ఉంది. తరాల తరబడి తెలంగాణాకు జరిగిన అన్యాయం అర్ధమైంది. తల్లి తెలంగాణాను విముక్తి చేయడానికి జరిగే ఉద్యమంలో తానూ ఒక సమిధ కావాలని అనుకునేవాడు. 2001లో మొదలైన మలిదశ తెలంగాణా ఉద్యమ సమయానికి గాయకుడిగా సత్తా చాటిన మిట్టపల్లి సురేందర్ అక్షరాలకు అగ్గిలా భగ్గుమనడం నేర్పి..ఆ నిప్పులతోనే పదాలు పుట్టించి..ఆ పదాలతో ఈటెల్లాంటి పాటలు కట్టి ఆ పాటలతో తెలంగాణా ఉద్యమానికి అవసరమైన క్షిఫణులు అందించాడు. నిజానికి మిట్టపల్లి తన మొదటి పాటను కేవలం 19 ఏటనే రాశాడు. బాల్యంలో ఎందరో కవులు, రచయితల పాటలను నిశితంగా స్పృశిస్తూ.. అందులో సామాజిక స్పృహ ఉన్న పాటలను ఆలింగనం చేసుకుంటూ..దగా పడ్డవారి తరపున వకాల్తా పుచ్చుకున్న పాటలను ముద్దాడుతూ ఎదిగాడు. కాళోజీ నారాయణ రావు వంటి అక్షర వృక్షం నీడలో ఎందరో కవులు తయారవ్వడాన్ని గమనించాడు. సుద్దాల హనుమంతు,



మహాకవి శ్రీశ్రీ,డాక్టర్ సి నారాయణ రెడ్డి, గద్దర్, గోరటి వెంకన్న ,వేటూరి సుంద్రరామూర్తి, సిరివెన్నెల సీతారామ శాస్త్రి చంద్రబోస్ లతో పాటు వందలాది జానపద రచయితలు, కవులను గమనిస్తూ.. ఆ గమనంలోంచి ఏదో ఒకటి నేర్చుకుంటూ ఎదిగానని చాలా వినయంగా చెబుతాడు మిట్టపల్లి సురేందర్. తెలంగాణా ఉద్యమంలో మిట్టపల్లి రాసిన ప్రతీ పాట ఓ అణుబాంబు లానే పేలింది. అది ఉద్యమాన్ని అణచివేయాలనుకునే వారి గుండెల్లో వణుకు పుట్టించింది. ఉద్యమ కారుల్లో ఉత్సాహం నింపింది. తెలంగాణా ప్రజల్లో..ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడే యువకుల్లో పౌరుషాగ్ని రగిలించింది. నిత్య చైతన్యాన్ని రగిలిస్తూ మిట్టపల్లి పాట ఉద్యమానికి వెన్నంటే నిలిచింది.






stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



తెలంగాణా ఉద్యమంతోనే ఒక్క సారిగా ఉప్పెనలా ఎగసి పడింది మిట్టపల్లి కీర్తి. అయితే ఆయన దానికి చాలా ముందే రాసిన అమ్మ పాట పెను సంచలనం సృష్టించింది. ఆ పాటతో రాత్రికి రాత్రే మిట్టపల్లి పేరు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ మార్మోగింది. కొందరు విప్లవ గీతాలే బాగా రాస్తారు. కొందరు ఉద్యమ పాటలపై తమ ముద్ర వేస్తారు. ఇంకొందరు భావగీతాలు, ప్రేమ పాటలతో అలరిస్తారు. మరి కొంతమంది లలిత గీతాలతో వెన్నెల వానే కురిపిస్తారు. మీరు ఏరకమైన పాటలు ఎంచుకుంటారు? అని మిట్టపల్లిని అడిగితే... ' ఏదో ఒక భావజాలానికో..ఏదో



# ఒక చెంప నిప్పుల వాన...
# మరో చెంప వెన్నెల సోన

ఒకరకమైన ఇతివృత్తానికో పరిమితమై పాటలు రాయడం నాకు ఇష్టం ఉండదని నిర్మొహమాటంగా చెప్పారు.కవి అన్నవాడు బహుముఖంగా తన ప్రజ్ఞను ప్రదర్శించాల్సిందే అంటారు మిట్టపల్లి. అందుకే ఆయన అన్ని రకాల పాటలనూ రాశారు. రాసి ఊరుకోలేదు. అన్ని రకాల పాటలతోనే సెహభాష్ అని పదిమంది చేత మెప్పులు పొందారు కూడా.ఒక పాట పేదోడి కన్నీటిని తుడుస్తుంది.ఒక పాట అమరవీరుల త్యాగానికి సలామ్ చేస్తుంది.మరో పాట ఉద్యమకారుడి చేతిలో ఆయుధమై యుద్ధానికి సిద్ధం అంటుంది.మరో పాట ప్రేమికుల మనసుల మధ్య ఊహల వారధి నిర్మిస్తుంది.అతని పాటే పాలకుల దుర్నీతిని నిక్కచ్చిగా ఎండగడుతుంది.ఇన్ని రకాల

## రెండు వైపులా పదునైన పాట ఉంది అతని తాన

పాటలు ఒక్క మిట్టపల్లి కలం నుండే వచ్చాయంటే ఆయన గుండెల్లో ఎన్ని మందుపాతరలు..ఎన్ని సముద్రాలు.. ఎన్ని బడబానలాలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అందుకే మిట్టపల్లి ఆల్ రౌండర్ అని ఆయన సహచర కవులతో పాటు మేధావులు కితాబు నిచ్చారు.సమర యోధుల త్యాగఫలం దొంగల పాలైందని కంటతడి పెట్టాడుస్వతంత్రానికి పట్టిన దుస్థితిని చూసి నిప్పు కణికలా మండాడు

STV SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

దేశం అంటే వల్లమాలిన ప్రేమ. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ చెప్పింది బాల్యంలో వంటబట్టించుకున్నాడు. స్వతంత్రం వచ్చిన తర్వాత దశాబ్ధాల కాలంలో దేశంలో పడ్డ దొంగలను చూసి మండి పడ్డాడు.స్వతంత్ర భారత దేశానికి పట్టిన దీన స్థితిని చూసి కుమిలిపోయాడు. పాలకుల తీరు చూసి భగ్గుమన్నాడు. ప్రపంచంలో చెప్పుకోడానికి భారత దేశం అయిదవ ఆర్థిక శక్తిగా అవతరించినా ఇప్పటికీ నా దేశంలో పేదలు ఆకలి కేకలు పెడుతూనే ఉన్నారెందుకని ఒళ్లు మండి ప్రశ్నించాడో పాటలో మిట్టపల్లి.'అన్నీ ఉన్నా పేదల ఆకలి తీర్చనిది ఇది బంగరు భువనమురో అన్న భారత మాత ఒడినిదరోతున్నదిరా దేశం నిదరోతున్నదిరా ఆ గాఢ నిద్రలో దేశం దొంగల






పాలవుతన్నదిరా ' అని ఆక్రోశించాడు.దేశం నిద్రపోతూ ఉంటే దొంగలు పడి దోచుకుంటున్నారని ఎత్తిపొడిచాడు పదునుగా.మన ప్రభుత్వాల హిపోక్రసీని మరో పాటలో తూర్పార బట్టాడు. మద్య నిషేద ఉద్యమాలకు ఒక పక్క మద్దతు ఇస్తూనే మరో పక్క బార్లకు లైసెన్సులిచ్చే పాలకుల ద్వంద్వనీతిని తుత్తునియలు చేశాడు. ధూమపానం ఆరోగ్యానికి హానికరమంటూ చిలుక పలుకులు పలుకుతూనే సిగరెట్లు అమ్ముకునే హక్కు ఎలా ఇస్తారసలు? అంటూ ఏకి పారేశాడు మిట్టపల్లి.'మద్య విమోచన ఉద్యమము నడిపిస్తూ బారుకు లైసెన్సు ఇచ్చేటి
ప్రభుత్వం సిగరెట్టు ఒంటికి హానికరమ్మంటూ
అమ్ముకునే హక్కు
ఇచ్చింది చట్టం



# నేనడిగితే ఎన్ కౌంటర్.. నువ్వడిగితే ఏమంటరో?

జరుగుతోన్న అన్యాయాలను ఎవరైనా ప్రశ్నిస్తే నక్సలైట్ అంటారు. ఆ వెంటనే ఎన్ కౌంటర్ చేస్తారు  అని తొంభైల నాటి  పరిస్థితులపై చురక అంటించారు. అందుకే అట్టడుగు వర్గాల తరపున చెల్లెమ్మను పిలిచి  అడగవే అమ్మా దేశం వెలిగిపోతోందని అంటున్నారు కదా..దేశంలోని అసమానతల  మాటేంటో తేల్చమను‘ అని ప్రశ్నించే వారిలో చైతన్య దీప్తి రగిలించాడు.‘అడగవే అమ్మా  ఈ భరత దేశం వెలుగుతోందట  అడగవే అమ్మానేనడిగితే ఎన్ కౌంటరు..నువ్వడిగితే ఏమంటరోకలిగినోళ్ల కలికి మేడ మేడకెదుటే మురికి వాడకారులోన దొరల జోరు కాలే కడుపుతో తిరుగునొకరుచూడవే పేదల ఆకలి పోరు



ఇదేనా దేశం మారిన తీరురాజ్యంలోన రాజకీయ జెండా తప్ప మరేదీ మారలేటటుకే పరిమితమైనది జన్మ ప్రాణాలకు   విలువన్నది  లేదమ్మా ఇలా  చెప్పుకుంటూ పోతే  మిట్టపల్లి పాటకు 360 డిగ్రీస్ లో చూడ్డం వచ్చు. వ్యవస్థలో ఏ లోపం ఉన్నా  వదిలిపెట్టడు. ద్రోహం చేసిన వారు ఎంతటి వారైనా వెనుకంజ వేయడు.


చెప్పాలనుకున్నది కుండబద్దలు కొట్టేయడమే తెలుసు. ప్రాణాలు పణంగా పెట్టి దులిపేయడమే వచ్చు.రాజీ పడ్డాలు..వెనకడుగులు వేయడాలు..అభిప్రాయాలు మార్చుకోవడాలు మిట్టపల్లి డిక్షనరీలో లేనే లేవు. అటువంటి రోజు ఎన్నటికీ రానే రాదంటున్నారు మిట్టపల్లి.



# అతని డీఎన్ఏలో సింగరేణి బొగ్గుంది

## అతని పాటలో అన్యాయాలను కాల్చేసే అగ్గుంది

సింగరేణితో మిట్టపల్లి సురేందర్ కి రక్త సంబంధమే ఉంది. సురేందర్ బంధువుల, మిత్రులు దూరపు చుట్టాలు చాలా మంది సింగరేణిలో పనిచేసేవారు. సింగరేణి గనిలో కార్మికుల జీవితాలు నిత్యం మృత్యువుతో పోరాటలే. దాన్ని చాలా చిన్న వయసులోనే దగ్గరగా గమనించాడు సురేందర్. గనిలోపల వారు పడే నరకయాతన సురేందర్ లోను అణువణువునూ కన్నీటితో తడిపేసింది. కొన్నేళ్ల క్రితం సింగరేణి గనిలో కార్మికులు పని



చేస్తున్నసమయంలో ఘోర విషాదం చోటు చేసుకుంది. మైన్ లోపల కార్మికులు బ్లాస్ట్ చేసినపుడు గోడకు రంధ్రం అయ్యి గనిలోకి అమాంతం నీరు పోటెత్తింది. పది నిముషాల్లోనే గనిలో 37 మీటర్ల ఎత్తుకు నీరు వచ్చి చేరింది. ఈ ప్రమాదంలో 17 మంది కార్మికులు చనిపోయారు. ఘటన అనంతరం గని దగ్గర ఒక స్థూపాన్ని పెట్టారు. ఆ స్థూపంపై మరణించిన కార్మికుల పేర్లు రాశారు.

ఓ వృద్ధురాలు తన చనిపోయిన తన కుమారుణ్ని తలుచుకుంటూ స్థూపం దగ్గర కుప్పకూలి ఏడుస్తోంటే.. ఆమె మనవడు చనిపోయిన ఆమె కొడుకు పేరు ఎక్కడ ఉందో ఆమెకు చూపించాడు. ఆ పేరునే తన కొడుకుగా భావించి ఆ కన్నతల్లి గుండెపగిలి ఏడుస్తోన్న దృశ్యాన్ని చూసిన మిట్టపల్లి సురేందర్ దుఃఖంలో మునిగిపోయాడు. ఆమె శోకంలోంచి..గని కార్మికుల చీకటి బతుకుల్లోంచి..ఓ విషాద కావ్యం భగ్గున సురేందర్ కలం నుంచి బయటకు వచ్చింది.'స్థూపాలు పుట్టినాయమ్మో సింగరేణి గుండెల్లో ఈనాడునెత్తుటి జెండాలు ఎగిరినాయమ్మో బొగ్గు బాయి తలమీద ఈనాడుతెగిన తాళిబొట్టుల నాతి రాళ్లు నేసుకుని కన్నీటి చుక్కలన్ని ఇటుకలోన వేసుకుని 'ప్రపంచంలో ఇతర కార్మికుల కష్టాలు నష్టాలు ఒకెత్తు అయితే బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల జీవితాలు మరో ఎత్తు. ఎందుకంటే అండర్ గ్రౌండ్ మైన్ లో పనిచేసే కార్మికులకు డ్యూటీ చేసే ప్రతీ రోజూ పునర్జన్మగానే భావిస్తారు. క్షేమంగా ఇంటికి చేరితే ఆ రోజు బతికున్నట్లు. మర్నాడు మళ్లీ చావుకు ఎదురెళ్లాల్సిందే. అందుకే సురేందర్ ఏమంటాడంటే'సింగరేణి పోరాట యోధులారా గనిలోన కన్నుమూసిన అన్నలారాగనిలో కన్నుమూసిన అన్నలారా మా సింగరేణి పోరాట యోధులారా' వ్యవస్థలోని



దుర్మార్గాలపైనా..మనుషుల్లోని అల్పత్వాల పైనా సురేందర్ అగ్ని వర్షమే కురిపిస్తాడు.



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in




# నవతరం ఆశలకు రెక్కలు తొడిగాడు

**ఆకాశానికి పాటలతో నిచ్చెన వేశాడు**
**సంకల్ప సిద్ధితో సంద్రాన్ని ఎదురీదాడు**

పాట రాయడం అంటే తమాషా కాదు. అది అంత ఆషామాషీ కాదు. గొప్పకవులు రాసిన పాట చూస్తే భస్ పాట రాయడం ఇంత ఈజీయా అనిపిస్తుంది. అలాగని కలం కాగితం ముందు పెట్టుకుని ఏదైనా రాద్దామనుకుంటే అక్షరం ముక్క ముందుకు కదలదు. ఎలాగంటే టెండూల్కర్ మైదానంలో రెచ్చిపోయి పరుగుల వరద పారిస్తుంటే ఓహ్ ఫోర్ కొట్టడం ఇంత తేలికా అనిపిస్తుంది. నిప్పులు చెరిగే బంతిని ఎదుర్కోవాలంటే కాళ్ళు వణుకుతాయి. పాట రాయాలి సరే. పాటలో ఏం చెప్పాలి? ఒక్కో దర్శకుడికీ ఒక్కో ఆలోచన ఉంటుంది. తాను అనుకున్న ఊహలకు పాట అద్దం పట్టాలని దర్శకులు కోరుకుంటారు. దర్శకులు కేవలం సందర్భాన్ని మాత్రమే చెబుతారు. దాన్ని అంది పుచ్చుకుని పాట రాయడం.. ఆ పాట అందరినీ మెప్పించడం అందరి చేత చప్పట్లు కొట్టించడం దర్శకుడి కళ్లల్లో ఆనంద భాష్పాలు కురిపించడం మామూలు విషయం కాదు. ఇటువంటి సందర్భాలు మిట్టపల్లి కెరీర్ లో చాలానే ఉన్నాయి.




S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in





విరాట పర్వం సినిమాలో ఓ అమ్మాయి ఆకాశంలో ఎగిరే పక్షులను చూసి తండ్రితో నాన్నా నేను కూడా అలా ఎగరాలంటే ఎలా? అని అడుగుతుంది. దానికి తండ్రి ఎంతో ఓపిగ్గా  అమ్మా ఏదైనా గట్టిగా అనుకుని సంకల్పంతో ముందడుగు వేస్తే నువ్వుకూడా ఎగరగలుగుతావు నువ్వు అనుకున్నది సాధించగలుగుతావు అని చెబుతాడు.ఈ సందర్భానికి పాట రాయమంటే మిట్టపల్లి కేవలం గంటలో ఓ అద్భుతమైన పాట రాశాడు.

'ఆశలే నీ రెక్కలయితే ఓ లచ్చా గుమ్మాడీ
ఆకాశాన్నే తాకచ్చే ఓ లచ్చా గుమ్మాడీ
సంకల్పం నీ లక్ష్యమైతే ఓ లచ్చా గుమ్మాడీ
సంద్రాన్నైనా ఎదురీదొచ్చే ఓ లచ్చా గుమ్మాడీ
నిను నీవే ఉలివై తొలుచుకుని
నడవాలి చీకటి దాటుకుని' -



ఈ పాట మామూలు హిట్ కాలేదు. ఆ పాట బిట్స్ ను రీల్స్ గా సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తే ఒక్కో రీల్ కి 50 మిలియన్ల వరకు వ్యూయర్స్ లైకులు కొట్టారంటే సురేందరన్న మ్యాజిక్ అర్థం చేసుకోవచ్చు. ఈ పాట జాగ్రత్తగా ఆలకిస్తే ప్రపంచంలో అసాధ్యం అన్నది ఏదీ ఉండదని భావి తరాలకు కావల్సినంత ప్రేరణ ప్రోత్సాహం అందుతాయి.


Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



# వరించి వచ్చిన నందిని

# అనుమానంగా చూశాడు

సినీ ప్రపంచం అంటేనే విపరీతమైన పోటీ. అందులో నంది అవార్డులంటే దానికి పెద్దల సిఫారసులు ఉంటేనే కానీ రావన్న విమర్శ ఉంది. సినీ పాటలు రాయడం మొదలు పెట్టిన అనతి కాలంలోనే సురేందర్ రాసిన ఓ పాటను నంది అవార్డుల జ్యూరీ విజేతగా ఎంపిక చేసింది. ఈ విషయం సురేందర్ కు తెలిసింది. అయితే ఆ ఏడాది అవార్డులన్నీ తెలంగాణా వాళ్లకే రావడాన్ని గమనించిన సురేందర్ అది ఎవరైనా సిఫారసు చేయడం వల్ల తనకు వచ్చిందేమో అని అవార్డు వద్దనుకున్నాడు. అవార్డు తీసుకునేది లేదని నిర్ణయించుకున్నాడు. ఈ విషయం విరాట పర్వం సినిమా దర్శకుడు వేణు ఉడుగులకు తెలిసి సురేందర్ ను వారించారు. నీ ఆలోచన తప్పు. ఆ అవార్డుకు నువ్వు నిజంగా అర్హుడివి కాబట్టే వచ్చింది. చాలా తెలంగాణా పాటలు పోటీ పడితే నీ పాటకే ఎందుకు అవార్డు వచ్చిందో ఆలోచన చెయ్యి అని సలహా ఇచ్చారు. అయినా అనుమానం తీరని సురేందర్ జ్యూరీలో సభ్యుడైన సంగీత దర్శకుడు, గాయకుడు రఘుకుంచెకు ఫోన్ చేసి తనకు అవార్డు ఎవరి సిఫారసుతో అయినా ఇచ్చారా అని అడిగాడు. దానికి రఘు కుంచె స్పందిస్తూ అటువంటిదేమీ లేదు. ముందుగా ఈ అవార్డును జగదానంద కారక పాట రాసిన జొన్నవిత్తుల రామలింగేశ్వరరావుకు ఇవ్వాలన్న ఒక



## తన అక్షరానికి వచ్చిన గౌరవమని తెలిసి నంది ఎక్కాడు

ప్రతిపాదన ఉండింది. అయితే సుప్రీం కోర్టు న్యాయవాది , నెల్లూరుకు చెందిన రమణి ఈ పాట కన్నా పోరు తెలంగాణా సినిమాలో ని రాతి బొమ్మలో కొలువైన శివుడా అన్న పాటకు ఇవ్వడం సమంజసంగా ఉంటుందని చెప్పడంతో జ్యూరీ సభ్యులంతా దానికి ఓకే చెప్పారని రఘు వివరించారు. అయినా అపోహ తీరని సురేందర్ ఏకంగా ఆ న్యాయవాది అయిన రమణికే ఫోన్ చేసి రఘు కుంచెని అడిగినట్లే అడిగాడు. దానికి రమణి కూడా నీ పాట చాలా అద్భుతంగా ఉంది ఆ పాటకు సార్ధకత ఉందని గట్టిగా చెప్పడంతో అప్పుడు కన్విన్స్ అయ్యి నంది అవార్డు తీసుకోడానికి ఒప్పుకున్న నిజాయితీ పరుడు మిట్టపల్లి సురేందర్. అంతే కాదు ఓ సందర్భంలో జొన్నవిత్తుల కనిపిస్తే ఆయన దగ్గరకు వెళ్లి మీకు రావలసిన నంది అవార్డు నాకు వచ్చింది సార్..నాకు గిల్టీగా ఉంది అని చెప్పేసరికి సురేందర్ లోని స్వచ్ఛమైన మంచితనాన్ని జొన్నవిత్తుల మెచ్చుకోకుండా ఉండలేకపోయారు. మీ తెలంగాణా వాళ్లు చాలా మంచి వాళ్లు అది నీలో బాగా కనిపిస్తోంది అని అనడంతో సురేందర్ ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నారు.



నంది అవార్డుకు ఎంపికైన ఆయన పాట తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగంతో అమరుడైన యోధుడు శ్రీకాంత్ తల్లి గర్భశోకం లోంచి సురేందర్ పాటను ఆవిష్కరించాడు.'రాతి బొమ్మలోన కొలువైన శివుడా రక్త బంధం విలువ నీకు తెలియదురానుదుటి రాత రాసే ఓ బ్రహ్మ దేవా తల్లి కొడుకుల ప్రేమ నీవు ఎరుగవురాతెలిసుంటే చెట్టంత ఎదిగిన నా కొడుకును తిరిగి తెచ్చివ్వగలవా నీ మహిమలు?పువ్వులో పువ్వునై నీ పూజ చేశాను నీరునై నీ అడుగు పాదాలు కడిగానుఒక్క పొద్దులు ఉంటూ ముడుపులు చెల్లించాను దిక్కునీవని మొక్కి ధీమాగ ఉన్నానుతొలి చూరు కొడుకని ఈశ్వరా నీ పేరు పెట్టుకుంటే శంకరాఅందుకే వేశావ ఈ శిక్షను అమర వీరుణ్ని చేశావ శ్రీకాంతును'ఈ పాటలో ముక్కంటి పైనే మూడో కన్ను తెరిచాడు సురేందర్ లోని కవి. బ్రహ్మదేవుడి రాతను తప్పుబట్టి ఇవేం కక్కిరి బిక్కిరి రాతలని నిలదీశాడు. దేవుళ్లిద్దరూ నిజంగానే ఈ పాట విని ఉంటే మిట్టపల్లి భుజం తట్టి సారీ చెప్పేవారే అంటారు సాహితీ వేత్తలు.



# ప్రకృతి ఒడిలో ఓనమాలు దిద్దాడు

**పల్లెటూరి యూనివర్శిటీలో ప్రపంచాన్ని చదివాడు**



దశాబ్దాలుగా ఈ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. కాలేజీలూ, యూనివర్శిటీలూ చదకపోయినా ప్రపంచ రాజకీయాలపై అలవోకగా




గోదావరి ఖనిలో నాన్న తో పాటు మేనమామల నీడలో ఓనమాలు దిద్దాడు. బడికైతే వెళ్లాడు కానీ చదివింది మాత్రం ప్రకృతమ్మ ఒడిలోనే. తొమ్మిదో తరగతి వరకే బడికెళ్లాడు. కానీ విశాల విశ్వంలో దాగున్న మతలబులన్నింటినీ పల్లెటూరి జీవితాల నుంచే నేర్చుకున్నారు. ఊరే మిట్టపల్లి సురేందర్ కి విశ్వ విద్యాలయం అయ్యింది. చుట్టూరా ఉన్నా సమాజాన్ని నిశితంగా నిజాయితీగా గమనించాడు. ఆ గమనంలో తనకు నచ్చింది నచ్చినట్లు..నచ్చంది నచ్చనట్లు శషభిషలు లేకుండా కుండబద్దలు కొడతాడు. రెండు రాసేస్తాడు.

విదేశీ కుట్రలను నిట్ట నిలువునా చీల్చేస్తాడు. ఇదెలా సాధ్యమని అడిగితే ‘ అన్నమయ్య ఏ యూనివర్శిటీలో చదివాడు? క్షేత్రయ్య ఏ కాలేజీ నుండి పట్టా తీసుకున్నాడు? తొలి విప్లవ కవి విశ్వకవి వేమన  ఏ క్యాంపస్ లో మెరిశాడు? అని ప్రశ్నల వర్షం కురిపిస్తాడు సురేందర్. అంటే క్లాస్ రూమ్ తపస్సులే మనిషిని రాటు దేల్చవని సురేందర్ భావం. ఆయన పాటల్లో సెలయేటి జలపాతాలు కనిపిస్తాయి..పొదు పొద్దున్నే  మంచువాన కురిసే చప్పుడు స్పష్టంగా వినిపిస్తుంది. కోయిలమ్మ గొంతు తియ్యగా పాడుతున్నా ఆ కోయిల గుండెల్లో ఉన్న గుబులు అర్థం అవుతుంది.



tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

## పాటలో మనసుని దాచి... మనసులో ప్రేమను వదిలి

# పాటకు పరవశం నేర్పిన అక్షర ప్రేమికుడతడు





ప్రేమ చిత్రంగా ఉంటుంది. చాలా విచిత్రంగా ఉంటుంది. అటువంటి ప్రేమపై యుగాల తరబడి ఎన్నో పాటలు వచ్చాయి. ఎన్ని పాటలు వచ్చినా ఏదో ఒక కొత్తదనంతో కొత్త కవులు రాస్తూనే ఉన్నారు. ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన లవ్ స్టోరీ సినిమా పెద్ద హిట్ అయ్యింది. ఈ సినిమా విజయంలో మిట్టపల్లి సురేందర్ ఓ పాట రాశారు.నీ చిత్రం చూసి నా చిత్తం చెదిరినే చిత్తరువురైతిరయ్యో అంటూ అద్భుతమైన పద ప్రయోగంతో పాటు మొదలవుతుంది.ఎంత చిత్రం ప్రేమ వింత వీలునామ రాసింది మనకు ప్రేమానిన్ను నాలో దాచి నన్ను నీలో విడిచి వెళ్లి పొమ్మంటుంది ప్రేమా అంటూ -ఎంతో ప్రేమగా పాట రాశారు సురేందర్.ప్రేమ పాటలు రాయాలంటే ముందుగా అక్షరం పై ప్రేమ ఉండాలి. ఆ వెంటనే పాటపై మమకారం ఉండాలి. ప్రేమికుల హృదయరాగాలను ఒడిసి పట్టగల నైపుణ్యం ఉండాలి. ప్రేమికుల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా పరకాయ ప్రవేశం చేయగలిగి ఉండాలి. ఇవన్నీ ఉన్నాయి కాబట్టే సురేందర్ ప్రేమ పాటలపైనా తనదైన రొమాంటిక్ సంతకం చేశారు. జార్జి రెడ్డి సినిమాలోనూ అద్భుతమైన ప్రేమ పాటను ఆవిష్కరించాడు. ప్రేమ పాటలో క్యూబా విప్లవ వీరుడు, అర్జెంటీనా యోధుడు చేగువేరా ప్రస్తావన తీసుకురావడం ద్వారా ప్రేమతో పాటు జార్జి రెడ్డి అభిమతాన్ని నాలుగక్షరాల్లో వ్యక్తం చేసిన గడసరి సురేందర్.

తర తరాలుగా దగా పడ్డ తెలంగాణా ప్రాంతానికి స్వతంత్రం కోసం ..ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎంతకైనా పోరాడాలని బాల్యంలోనే డిసైడ్ అయ్యాడు మిట్టపల్లి. . ఉద్యమ సమయంలో ధూం ధాం కార్యక్రమాలకే అంకితమై నడిచాడు మిట్టపల్లి. ఒక్కో సారి రోజులో పదికి పైగా ధూం ధాం వేదికలపై మిట్టపల్లి పాటే మెరిసేది. తెలంగాణా వ్యతిరేకులపై అతని పాట నిప్పులు చెరిగేది. మలిదశ తెలంగాణా ఉద్యమంలో మిట్టపల్లి పాటలు ఈటెలయ్యాయిఉద్యమానికి అవి



# గులాబీ పార్టీ నాయకుడైనా అన్ని పార్టీల నేతలతో ఆత్మీయ బంధం

## మిట్టపల్లి చేత పోటీలు పడి పాటలు రాయించుకున్న కాంగ్రెస్, బిజెపి నేతలు





క్షిపణులయ్యాయి.ఉద్యమ సమయంలోనే మిట్టపల్లికి నాటి ఉద్యమ నేత, బి.ఆర్.ఎస్. వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావుతో పరిచయం అయ్యింది. కేసీయార్ ను ఎంతగానో ఆరాధించే మిట్టపల్లి సురేందర్ బి.ఆర్.ఎస్. లో సభ్యుడిగా కొనసాగుతున్నారు కూడా. ఆయన పాటలకు ఫిదా అయిన వివిధ రాజకీయ పార్టీల నేతలు మాత్రం మిట్టపల్లి సురేందర్ మావాడే అన్నట్లు ఆయనతో సన్నిహితంగానే ఉంటారు.ప్రధాన పార్టీలకు చెందిన అగ్రనేతలంతా మిట్టపల్లిని అభిమానిస్తారు.


Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి సంబంధించి విద్యాసాగరరావు, బండారు దత్తాత్రేయ, వెంకయ్యనాయుడు,కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్ లతో మిట్టపల్లి సురేందర్ కు మంచి అనుబంధమే ఉంది. అది పాట బంధమే. ఆయన పాటపై మమకారంతోనే ఈ నేతలంతా మిట్టపల్లితో సన్నిహితంగా ఉండేవారు. ఈ క్రమంలోనే ఓ సారి ఢిల్లీలో మిట్టపల్లి చేత పాటలు రాయించుకుని పాడించుకుని ఆయనకు బిజెపి జాతీయ నాయకుల చేత సన్మానం కూడా చేయించారు. మిట్టపల్లి పాటలు విని నాటి కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ కూడా మెచ్చుకున్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి  మిట్టపల్లి పాట చాలా ఇష్టం. కాంగ్రెస్ సీనియర్ నేత దామోదర రాజనరసింహ అయితే తెలంగాణా ఇచ్చిన సోనియా గాంధీపై ఒక పాట రాయమని అడిగి మరీ రాయించుకున్నారు. అలాగే రేవంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీ కోసం పాటలు రాయించుకున్నారు.



అందరితోనూ స్నేహంగానే ఉండే మిట్టపల్లికి కేసీయార్ అంటే మాత్రం ప్రత్యేక అభిమానం.

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

# ఏ పాట పడితే ఆ పాట రాయనే రాయడు

## ఎంత డబ్బు ఇచ్చినా అశ్లీల పాటలకు కలం ఇవ్వడు



అన్ని రకాల పాటలు రాసే మిట్టపల్లి సురేందర్ కు కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయి. వాటికి ఎప్పుడూ కట్టుబడే ఉంటాడాయన. జానపద పాటలతో తెలంగాణా అంతటా ఆయన పేరు మార్మోగడంతో సహజంగానే మిట్టపల్లి చేత పాటలు రాయించుకోడానికి తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖులు కూడా ఆసక్తి చూపారు. ఈ క్రమంలో ఆయన సినిమాలకూ అద్భుతమైన పాటలు రాస్తూ అనతికాలంలోనే నంది అవార్డును అందుకున్న సంగతి తెలిసిందే. విప్లవ గీతమా, ప్రేమ పాటా, లేక లలిత గీతమా, పొలిటికల్ సెటైర్ దంచాలా అన్నది దర్శకుల డిమాండ్. ఏ పాటకైనా మిట్టపల్లి రెడీ. కానీ షరతులు వర్తిస్తాయి. మహిళను కించపరిచేలా కానీ..వారి అందాలను అసహ్యంగా వర్ణించేలా కానీ పాట రాయమంటే మాత్రం మిట్టపల్లి కలాన్ని తీసి జేబులో దాచేస్తారు. ఓ సినిమాలో అన్ని పాటలూ మిట్టపల్లి చేతనే రాయించుకోవాలనుకున్నారు దర్శకుడు.

ఇంచుమించు అన్ని పాటలూ మిట్టపల్లే రాశారు కూడా. అదే సినిమాలో ఒక ఐటెమ్ సాంగ్ కూడా ఉంది. దాని సందర్భం చెప్పగానే మిట్టపల్లి ఈ ఒక్కపాట మాత్రం నేను రాయలేను సార్.. ఎవరికైనా ఇచ్చేయండి అన్నారు. అయితే దర్శకుడు మాత్రం మిట్టపల్లిని ఎలాగైనా ఒప్పించాలని ఈ పాటకూడా రాస్తే టైటిల్స్ లో మీ పేరు సింగిల్ కార్డ్ పడుతుందని ఆశపెట్టారు. దానికి మిట్టపల్లి చిన్నగా నవ్వేసి అదేమీ కిరీటం కాదు. అదే కిరీటం అయితే ఆ కిరీటం నాకు అవసరం లేదు సార్. ఏమీ





అనుకోకండి నేను రాయలేని అని నిర్మొహమాటంగా చెప్పి తన వ్యక్తిత్వాన్ని చాటుకున్నారు. దానికి దర్శకుడు ముందుగా ఆశ్చర్యపోయినా మిట్టపల్లిని మెచ్చుకోకుండా ఉండలేకపోయారు. ఇటువంటి కవులు ఈ కాలంలో కూడా ఉండడం చాలా గొప్ప విషయం అని అభినందించారు.




S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



## కమ్మరన్న... కుమ్మరన్నల పొట్టకొట్టిన


# చైనాను బంద్ చేయండి

### మన చేతి వృత్తులను కబళించే అంతర్జాతీయ దొంగ డ్రాగన్ కంట్రీకి చెక్ చెప్పండి





మిట్టపల్లి సురేందర్ క్షణం తీరిక లేకుండా పాటలు రాస్తూ ఉంటారు. సంగీత కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంటారు. సినిమా షూటింగుల్లో బిజీగా ఉంటారు. ఇంత బిజీలోనూ ఆయన ప్రపంచ పోకడపై ఓ కన్నేసే ఉంచుతారు. దేశంలో ప్రజల జీవన స్థితిగతులపైనా దృష్టి సారిస్తూనే ఉంటారు. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిన చైనా ను ఏళ్ల తరబడి గమనిస్తూనే ఉన్నారు మిట్టపల్లి. చైనా వాడు మామూలోడు కాదు వాడు మన సంపదలను దోచుకుంటోన్న గజ దొంగ అంటారు మిట్టపల్లి. మన ఎరుకలు తయారు చేసే తట్టా బుట్టల దగ్గర నుంచి మన చేతివృత్తుల వారు ఉత్పత్తి చేసే ప్రతీ వస్తువునూ చైనా వాడు మాయం చేయడాన్ని చీల్చి చెండాడారు మిట్టపల్లి. మన గ్రామీణ సంపదను యాభై ఏళ్ల క్రితమే కనిపెట్టిన చైనా వాడు మన సంపదను కొల్లగొట్టి మన అన్నదమ్ములకు ఉపాధిలేకుండా చేసి మన దేశాన్ని ఆర్థికంగానూ దెబ్బతీస్తున్నాడని మిట్టపల్లి అంతర్జాతీయ ఆర్థిక రంగ నిపుణుడిలా డ్రాగన్ దోపిడీని బట్టబయలు చేశారు.



లోకాన్ని చైనా లోబర్చుకుంటూ పుట్టిననోడికి ఆట బొమ్మ ఇచ్చిందిఉద్యోగికేమొఒ కంప్యూటర్ ఇచ్చిందిప్రతీ ఒక్కరికీ సెల్ ఫోను ఇచ్చిందిఆడవాళ్లకుక స్పెషల్ టిక్ టాక్ ఇచ్చిలేపింది జగమంతా పిచ్చి‘ అని చైనా గారడీ గుట్టు విప్పారు మిట్టపల్లి.‘వేసేటి స్విచ్చు.. వెలిగేటి లైటు.. తిరిగేటి ఫ్యాను.. ఒరిగేటి సోఫా.. కూర్చున్న కుర్చీ.. తింటున్న కంచం .. పడుకునే మంచం ఇల్లంతా వ్యాపించి ఉన్నాది చైనా సిగ్గంటే కొనవద్దు ఇకమీదకైనా‘మన దేశం బాగుపడాలంటే ఆర్థికంగా ఎదగాలంటే మన దేశీయ



ఉత్పత్తులనే కొనాలని సూచించే మిట్టపల్లి చైనా ఉత్పత్తులను ఎవరూ కొనవద్దని పిలుపు నిచ్చాడు.కరోనా వైరస్ ను ప్రపంచం పైకి వదిలిన మాయదారి చైనా వాడు సూక్ష్మ జీవిని పంపి ప్రపంచాన్ని చంపుతున్నాడని మిట్టపల్లి నిప్పులు చెరిగారు.‘సూక్ష్మంగా లోకాన్ని దోచుకున్నాడు సూక్ష్మ జీవిని పంపి చంపుతున్నాడువినాశనాలన్నీ మేడిన్ చైనా..చైనాకున్న రెండో పేరు కరోనా‘ ఇదే కరోనా సమయంలో

మన దేశంలోనే అగ్రగామి పారిశ్రామిక వేత్త టాటా కంపెనీల అధినేత రతన్ టాటా 1500 కోట్ల రూపాయల విరాళాన్ని ప్రకటించి మానవత్వాన్ని చాటుకున్నారని గుర్తు చేసిన మిట్టపల్లి.. ఇంత సాయం చేసిన టాటా ఉత్పత్తులను మనలో ఎంతమంది కొంటున్నారు? అని నిలదీశారు. తెల్లారి లేస్తే అందరూచైనా ఉత్పత్తులు కొని మన దేశం తిండి తింటూ చైనా వాడి సంపద పెంచుతున్నారని మండి పడ్డారు మిట్టపల్లి సురేందర్. అందుకే అందరూ దేశీయ ఉత్పత్తులు కొంటే అనతి కాలంలోనే భారత దేశం సూపర్ పవర్ అవుతుందని అన్నారాయన.





Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in





# అతను అమెజాన్ అడవి లాంటివాడు

## చెట్టూ పుట్టలను తాకుతూ సాగే స్వచ్ఛమైన ఏరులాంటివాడు



చివరగా మిట్టపల్లి సురేందర్ ఒక ఏరులాంటి వాడు. స్వతంత్రగా దూసుకుపోతాడు. అతను పెరట్లో కుండీలో పెరిగే మొక్క కాదు. అమెజాన్ అడవిలా స్వేచ్ఛగా విస్తరించే సహజ సిద్ధ పొగరు ఆయన సొంతం. రెండు దశాబ్ధాల క్రితం మొదటి పాటకు ముందు ఏ విలువలతో ఉన్నాడో ఇప్పుడూ అవే విలువలకు కట్టుబడి కొనసాగుతున్నాడు. బడుగు బలహీన వర్గాలు, అణచివేతకు గురవుతోన్న తన జాతి జనుల చీకటి బతుకులకోసం వెలుగుపాట పర్చిన వేగుచుక్క మిట్టపల్లి సురేందర్ అని ఆయన గురించి బాగా తెలిసిన కవులు అంటారు. మిట్టపల్లి సురేందర్ ముని ముందు మరెన్నో అద్భుత పాటలు రాస్తూ వెన్నెల కురిపిస్తూ.. అవసరమైనపుడు నిప్పుల వాన కురిపిస్తూ జనపదాల తరపున వకాల్తా పుచ్చుకున్న విల్లులా దూసుకుపోవాలని ఆశిద్దాం.

tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

# పాట మాది

Mittapalli
STUDIO

మన మాట

అనిల్ కుమార్ కుంట....

సందేశ్ మీడియా...

93933 44405



S tv
SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

SANDESH PLUS